

# కన్నీటి బిందువులు

మల్లిఖార్జునరావు
కొండపి

ఆ గుడిసె ముందర తండ్రి కొడుకులు, ఆరిపోయిన చలిమంటముందు వణంగా ముడుచుకుని కూర్చున్నారు! లోపల కోడలు లక్ష్మి. ప్రసవ వేదన అనుభవిస్తున్నది. ఉండి, ఉండి, ఆమె నోటినుండి వెలువడే బాధాపూరిత ధ్వనికి, ఆ ఇద్దరు భయ విహ్వలులైపోతున్నారు! చలికాలపు రాత్రి, ప్రకృతి అంతా నిశ్శబ్దంగా ఉంది! గ్రామమంతా గాడాంధకారంలో మునిగివుంది.

'బతికేట్టులేదు! పగలల్లా బిఘెత్తడంలో గడిచిపోనాది ఒకసారి, దానికాడికెల్లి చూచిన్నా రారా!' అన్నాడు పుల్లిగాడు.

'వచ్చేది, తొందరగ పోవరాదా! మూపి మాత్రం ఏం చేసేది.' అన్నాడు మొగుడు వర్శిగాడు.

'దయ, అనేది ఉండదంటరా, ముది నష్టపోడా. నీ గుండెలో? ఏడాదినుంచి దాంతో సుఖించావు! దానికేనంటరా యీ ద్రోహం?'

'దాని బాధ, ఆ కాళ్లు సేతులు కొట్టుకోవడం, నేను చూడలేనసే!'

కులం ఏనాది. వూరంతా చెడ్డపేరు. పుల్లిగాడు ఒకపూట పనిచేస్తే మూడు దినాలు విశ్రాంతి తీసుకుంటాడు. నర్శిగాడు అంతకంటె పనిదొంగ. అరగంట సక్రమంగా పనిచేస్తే గంటన్నరసేపు యవ్వారాలు చేస్తూ, బీడీలు కాలుస్తూ కాలక్షేపం చేస్తుంటాడు! అందువలనవే వీరికి కూలి పని ఎక్కడా దొరకదు! యింటికాడ పిడికెడు గింజలున్నాయంటే చాలు, పని మొహం చూడరు. రెండు మూడు ఉపవాసాలు ఆయినతర్వాత, ఏ చెట్టో, పుట్టో పట్టుకుని, తండ్రి కట్టెలు కొడితే, కొడుకు అమ్ముకుని వస్తాడు. ఆ డబ్బు ఉన్నంతవరకూ అటూ ఇటూ బలాదూరు తిరుగుతారు. మళ్లీ ఉపవాస స్థితి వచ్చేసరికి ఏ కూలి నాలికోసమో దేవుళ్లాడుతుంటారు! వూళ్లో పనులకేమి కొదవలేదు. క్షేత్రు గ్రామం! వడుమువంచి పనిచేసే వాడికి లక్ష పనులు! కాని వీళ్ళకుమాత్రం దొరకవు!

యిరువురి జీవితం అతి దారిద్ర్యంగా యింట్లో రెండు మూడు కుండలు తప్ప వేరే సంపత్తి లేదు. పేలికలు కప్పుకుని జీవిస్తుంటారు! సంసార బాధలు

... ... బెప్పాబబ్బలు అంటు పున్న సిగ్గు, శరం, చీకు, చింతా, ఏకోశానా లేవు. ఎప్పుడూ అప్పుల్లో మునిగి తేలు తుంటారు.

ముఖాలు ఎంత దీనంగా వుంటాయంటే వసూలయ్యే ఆశ లేకపోయినా, ఆ దీనత్వాన్ని చూసి, కాస్తో కూస్తో అప్పు యిస్తుం టారు ఆవూళ్ళోవాళ్ళు!

యితగుల తోటల్లో, ఏ దోసకాయలో పుచ్చకాయలో, అరటికాయలో దొంగతనం చేసి కడుపు నింపుకుంటారు! అది లేకపోతే, ఏ మొక్కజొన్న కంకులో తెచ్చుకుని కాల క్షేపం చేస్తుంటారు! పుల్లిగాడు ఈవృత్తి తోనే, 55 సం. జీవితాన్ని గడిపాడు! తండ్రి అడుగుజాడల్లోనే, నడవడం గాకుండా, తండ్రినే మించి పోతుంటాడు కొడుకు నర్సిగాడు.

యిద్దరూ చలిమంట ముందు కూర్చుని, దొంగిలించి తెచ్చుకున్న చిలగడ దుంపలు కాల్చుకుంటున్నారు! పుల్లిగాడి భార్య మర ణించి, చాలా కాలమైంది. నర్సిగాడికి నిరుటేడే పెండ్లయింది! లక్ష్మి వచ్చి నప్పటినుంచి, పిండి విసరటమో, పప్పు రుబ్బటమో, నలుగురింట్లో పాచిపని జేసి కూటికి పంపాదించేది! లక్ష్మి వచ్చిన కాడనుంచి, యిద్దరు సోమరిపోతు లైనారు ఎవురన్నా కూలికి పిలిస్తే చాలు, ఎక్కడా లేని కూలి అడుగుతారు! ఒక్కొక్కప్పుడు మాకేం ఖర్మ ఈ కూలిపని చేయడానికి అన్నట్లు మాట్లాడుతుంటారు! లక్ష్మి ఈ రోజున ఘోరమైన ప్రసవ వేదన అనుభవిస్తుంటే, వీళ్ళిద్దరూ అదెప్పుడు చస్తుందా, ఎప్పుడు సుఖంగా నిద్ర పోదామా అన్నట్లు కూర్చున్నారు!

'పోయి, దాని గెతెట్లుందో సూసిరా?' అన్నాడు పుల్లిగాడు! కాలిన చిలగడదుంప తోలు తీస్తూ!

'గెతేం దెహె—కొల్లి బ్రతె గొడ్డున్న ట్లుంటది! యింకెట్టా వుంటది?' లోపలికిపోతే, చిలగడ దుంపల్లో పెద్ద భాగం కాజేస్తాడేమోనని, నర్సిగాడి భయం. అందుకని, 'ఆడికి పోవటానికి బయం తాస్తా వుంది.' అన్నాడు.

'బయం ఏందిరా? నేను ఈడనే వుండానుగ?'

'అయితే, నువ్వే పోయి సూసిరా!'

'ఛ, ఛా! ఎదవ నాయాలా! సిగ్గుం దంటరా నీ కసలు? మొగంకూడ సరిగా సూడని దాన్ని, దిసమొలతో చూడమంటా వంటరా? నన్ను చూస్తే అది లజ్జతో చస్తదిరా! అమ్మ పోయినప్పుడు మూడు దినాలు, దాని దగ్గరనుంచి కదిలితే ఒట్టు.'

'పిల్లో పీసో పుడితే యింటా, సొంటి చమురు ఏయి లేవుగదాయని ఆలోచిస్తా వుండా!'

'భగవంతుడి దయే వుండాలి గాని, యిప్పుడు యియ్యనోళ్ళు రేపు పిలిచి డబ్బు లిస్తారు. నాకు ఎనిమిదిమంది పుట్టారు. అప్పుడు యింతే! యింటో ఏం ఉండేది? ఎట్టనో, ఆభగవంతుడు ఒడ్డునేసేవాడు! ఆఁ మన పిచ్చికాని, నారుపోసినవాడు, నీరు పోయలేక పోతాడా!'

లోకంలో రాత్రింబగళ్ళు చెమటోడ్చి కష్టపడేవాళ్ళ బ్రతుకు ఎలావుంది? కండలను కరిగించి, ఒళ్ళువంచి, పనిజేసే కార్మిక, కర్షకులకంటె, వారిని తమ చెప్పు చేతలలో వుంచుకున్న యజమానులే ధనవంతు లౌతున్నారు! యిటువంటి లోకంలో, ఆతండ్రి కొడుకుల మనోవృత్తి గల వాళ్ళు పుడుతుంటారంటే ఆశ్చర్య మేముంది?

కష్టపడి బ్రతికేవాడికి న్యాయం ధర్మం అవసరంలేదు! తన బ్రతుకేందో తనేందో. అందుకే పుల్లిగాడు వారితో అసలు కల వడు!

యిద్దరూ చిలగడ దుంపలు వేడి వేడివి తినడం ప్రారంభించారు! నిన్నటి నుంచి, ఏమి తినలేదేమో! ఆ ఆకలిమీద నాలుకలు చుర్రుమంటూన్నా దవడలు గొంతు కాలుతున్నా, కనులవెంబడి, ముక్కుల వెంబడి నీళ్ళు కారుతున్నా తినడంమాత్రం మానలేదు!

పుల్లిగాడికి ముప్పై ఏళ్ల నాటి సంఘటన మెదిలింది! తనువెళ్ళిన లక్షాధి కారిఅయిన రామిరెడ్డిగారి యింట్లోపెళ్ళి! వాడిజీవితంలో సంతృప్తిగా భోజనం చేసిన రోజు అది ఒక్కటే.

'ఆ యిందు మర్చిపోలేంరా! మళ్లీ అటు వంటిదూడే దొరకలేదు! పిల్ల తరుపోళ్ళు అందరికి పొట్టనిండా కోడిఫలావు పెట్టారు!

చిన్నాళ్ళు పెద్దోళ్ళు అంతా తిన్నారు! వాసామిరంగా! ఆపచ్చళ్ళు—ఆ కూరాకులు, ఆ పలారాలు అబ్బ—అటి రుసి యిప్పుడెల సేప్పేది! ఒద్దన్నకొద్ది వడేసేవోళ్ళ వడ్డన గోళ్ళు. కూడుతిన్నాక, ఆకులు వక్కలు యిచ్చారు! ఆకులకు సున్నం రాసుకునే ఓపికలేక అలాగే నమిలి పారూనికినా! ఆపాట్న ఎల్లి నిద్రపోయాను! రామిరెడ్డి గారంటే, ఎటువంటోరు, ఏంకతా!' అన్నాడు పుల్లిగాడు మళ్లీ అటువంటి విందు ఎప్పుడు దొరుకుతుందా అని ఆలో చిస్తు.

ఆమాటలు వింటూంటే నర్సిగాడికి నోట్లో నీరూరింది.

'యిప్పుడు అటువంటి యిందు ఎవరు పెడ్తారు?' అన్నాడు నాలిక చప్పరిస్తూ—

'అంత మాత్రపోళ్ళు యిప్పుడెవుర్లే! ఆకాలమే ఏరు. అంతా పీనాసోళ్ళు! పెళ్ళి ళ్లల్లో ఖర్చుపెట్టరు! కర్మాంతరాల్లో ఖర్చు చేయరు! దానం ధర్మం చెయ్యరు! బీదోళ్ల నోట్లో దుమ్ముకొట్టి సంపా దించిందంతా ఏడవెడ్తామనో?'

అంటూ చిలగడ దుంపలు తినడం పూర్తిచేసి, యిద్దరు అక్కడ పొట్టలో కాళ్ళు పెట్టుకుని తమ తమ చిరిగిన ధోవతులు కప్పుకుని నిద్రపోయారు!

లోపల లక్ష్మి యింకా బాధపడుతూనే వుంది.

* * *

ఉదయాన్నే నర్సిగాడు గుడిసెలోకివెళ్ళి పెళ్ళాం నిర్జీవం అయిపోయి ఉండడం చూశాడు. ముఖంపై ఈగలు ముసురు తున్నాయి! అదివరకు లోపలికి పీక్కుపోయిన కళ్ళు యిప్పుడు బయటికి వెళ్ళుకొచ్చాయి! గర్భంలోని పిండం ప్రాణవిహీనమై పోయింది!


నర్సిగాడు పరిగెత్తుకుంటూ పుల్లిగాడి దగ్గరకు వచ్చాడు! యిద్దరూ రొమ్ములు బాదుకుంటూ శోకాలుపెడుతూ ఏడ్వడం మొదలుపెట్టారు. యిరుగు పొరుగువారు యీఏడ్పులు—పొడబొబ్బలువిని, పరుగెత్తు కునివచ్చి పూర్వాచారం అనుసరించి ఆదార్భాగ్యులను ఓదార్చడం మొదలు పెట్టారు!

వీళ్ళకి ఎక్కువ ఏడవవలసిన అవసరం కనపడలేదు! దహన సంస్కారానికి కట్టెలు లవి, యివి కావాలి ఏదో సామెతచెప్పినట్లు గద్దగూట్లో ఎంతమాంస ముంటుందో

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాల్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరమేలేదు!
DOL-327 TEL



వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్




రు. 285/— వెలగల ప్రపంచ ప్రఖ్యాత "నేషనల్ డీలక్స్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరును నెలకు రు. 10 వంతున చెల్లించి పొందండి. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపబడును వెంటనే వ్రాయండి

IMPEX INDIA (WAPT)
P. B. 1045, DELHI—6.



1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలలో జరుగు ముఖ్య సంఘటనలు



అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషనులు, ట్రాన్స్‌ఫరు, ఏం జీవనం, వివాహం సుఖ సంతోషం మరియు వేరు విషయాలను గూర్చి సమాచారము రు. 1-25 లకే పంపెదము. పోస్టేజీ ఉచితం. తప్పుగా ఋజువైన పైకము వాపసు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86. JULLUNDUR CITY.


# కన్నీటిబ్రతుకులు

వీళ్లదగ్గర అంతే డబ్బుంటుంది.

తండ్రి కొడుకులు లబో—దిబోమంటూ వూళ్లో జమిందారింటికి వెళ్ళారు! ఆయనకు వీళ్లిద్దరంటె పరమ అసహ్యం! యిదివరలో దొంగతనాలు చేసినందుకు, పనికి వస్తామని ఎగ్గొట్టినందుకు చిరాకు దన్నాడు!

'ఏరా! పుల్లిగా! యిప్పు డెక్కడా కనపడటంలేదు?' ఆయన అడిగాడు, కొంచెం అసహ్యంగానే!

'ఏం, సెప్పేది దొరా! పెద్ద ఆపదొచ్చింది. రేత్రి నర్సిగాడి పెళ్లాం సచ్చిపోనాది! రేత్రెల్లా బాధ పడ్తానే వుంది దొరా! ఉన్నవాడికి మందు, మాకు యిచ్చినా, లాభం లేకపోయింది! యింక దిక్కు లేదు దొరా! అంతా నాశనమైపోయాం! మీ పాదాలకాడ బతికేవోళ్లం దొరా! సేతులలో వున్నది కాస్తా మందుకు, మాకుకు అయిపోయినాది. పెబువోరి దయ వుంటేగాని పీనుగ లేవదు దొరా!' కళ్లల్లో నీళ్లు నింపుకుని, తల వేల వాల్చి, గుక్క తిప్పుకోకుండా అదివరకే ఆలోచించి పెట్టుకున్న ఆ వాలు మాటలు అనేశాడు పుల్లిగాడు!

జమిందారు దయార్ద్ర హృదయుడే! కాని 'పోరా గాడిద! పిలిస్తే పనికి రావు, అవసరం వస్తే ఏడుస్తావు పో' అందా మనుకున్నాడు! సమయం కాదనుకుని, అయిదు రూపాయలు వాడి మొహాన పారేశాడు, మళ్లీ వాడివైపు చూడకుండా!

పుల్లిగాడికి జమిందారు పేర దండోరా వేయటం బాగా చేతనవును. జమిందారుగారే అయిదు రూపాయలు యిస్తే, యివ్వకుండా ఉండటానికి, యితరులకు ఏలా వీలవుతుంది?

తలా 5, 10, పైసలు యిచ్చారు. ఒక గంటలో పుల్లిగాడి దగ్గర పది రూపాయలు చేరినవి. ఒకరు కాసిని గింజలు, మరియొకరు కాసిని కట్టెలు యిచ్చారు. మూడు జాములకు శవంమీది గుడ్డను తీసుకుని రావడానికి వెళ్లారు.

గుడిసె దగ్గర యిరుగు పొరుగువారు, వాపోలు అవి, యివి బిగిస్తున్నారు లక్ష్మి మంచితనం తల్చుకుంటూ. గ్రామంలోని స్త్రీలందరూ లక్ష్మి దుస్థితిని చూసి రెండు కన్నీటి బొట్లు రాల్చారు.

* * *

యిద్దరు బజారు చేరారు.

'దాన్ని కాల్చడానికి కట్టెలు సరిపోవంటరా? నర్సిగా!' అన్నాడు పుల్లిగాడు.

'కట్టెలు సరిపోతాయి. యిప్పుడు కావల్సింది ఆ గుడ్డ ముక్కే' నర్సిగాడన్నాడు.

'అయితే, ఏదోటి సనకరకం తెద్దాం?'

'అవును. లేకపోతే పీనిగి లేసేయాలకి రేత్రి అవుద్ది. అప్పుడు ఎవుడు సూస్తాడు ఆ గుడ్డ.

'ఏం, ఆశారండా యిది. బతికుండగానె మానం కప్పుకోటానికి గుడ్డపీలికైనా పర్వాలేదుగాని, చస్తే కొత్త గుడ్డ కావాలంటారు!'

'గుడ్డ చవంతోపాటే కాలిపోతాదిగదా?'

'మరి, లేకపోతే ఉంటాదంటరా? యీ అయిదు రూపాయిలు యెంటనే దొరికుంటె మందోమాకో సూసేవాళ్లం'

యిద్దరూ ఒకరి హృదయంలోమాట యింకొకరు తెలుసుకుంటున్నారు. బజారులో ఆకొట్టుకి, ఈకొట్టుకి తిరిగారు! చాలాగుడ్డలు బేరంచేశారు! కాని ఏదీ నచ్చలేదు. సాయంత్రం అయింది. దైవవశాత్తు వాళ్లిద్దరు కల్లు దుకాణం ముందుకు నెట్టబడ్డారు! లోపలికివెళ్లారు! కాసేపు సందిగ్ధావస్థలోపడి నిలబడ్డారు

'మాక్కూడ ఒకలొట్టపొయ్యి' అన్నాడు పుల్లిగాడు చూసిచూసి కల్లు పోసేవాడి దగ్గరకుపోయి.

యిదరూ శాంతంగా కూర్చుని తాగడం మొదలుపెట్టారు!

రెండుమూడు లొట్లు తాగేసరికి నిషెక్కువైంది.

'గుడ్డకొంటె, ఏం ఒచ్చుద్దిరా? అది కాలిపోయేదేరా? దాంతో ఏమైనా పోద్దా?' అన్నాడు పుల్లిగాడు.

'ఏమిటిదో! ఈ పెపెంచకం!యీళ్ళు, యీ బాపనోళ్లకు వందలొందలు యియడం ఎందుకో? పరలోకంఅంట! పరలోకం ఆడ సోటు దొరకద్దో, దొరకదో ఎవడ సూసొడు' అన్నాడు నర్సిగాడు పైకిచూస్తూ

'గుడ్డేదనీ అల్లడిగితే ఏం సెపుతా, వాయన?'

'[illegible]ల్లనుంచి జారిపోయిందయ్యా—ఎంత వెతికినా దొరకలేదని సెపుదాం!' పుల్లిగాడు నవ్వుతూ అన్నాడు.

'ఆళ్లు నమ్మతారంటా?'

'నమ్మకపోయినా మళ్ళీ యిత్తారు'

'నర్సిగాడికి నవ్వు వచ్చింది ఎంత అనుకున్నా పట్టని యీ అదృష్టానికి.'

'పాపం బలే మంచిమనిశది. సచ్చేటేల కూడ, యింత బాగా తింటానికి పెట్టి పచ్చింది' అన్నాడు.

మిగిలిన సగం లొట్టి కాళి చేశాడు. యిక కొద్దిగమాత్రమే మిగిలాయి డబ్బులు. గుడ్డేదని అడుగుతారని భయం కాని తిడతారని భయంగాని ఏకోశానా వారికిలేవు!

# కన్నీటిబ్రతుకులు

'మన మనస్సు నిండుతుంది దానికి మాత్రం పున్నెం రాదంటరా?'

పుల్లిగాడు ఆలోచిస్తూ—

'తప్పకరావాలి: యిటువంటి తిండి యీ జీవితంలో దొరికిందా? మేం మనసారా దీవిస్తుందాం! ఓ దేవుడా నీవు సర్వాంతరామివి. దాన్ని వైకుంటానికి తీసుకెళ్ళాలి' అన్నాడు నర్సిగాడు తలవంచుకొని నిమీలిత నేత్రుడై!

ఒక క్షణంతరువాత నర్సిగాడికి ఒక అనుమానం వచ్చింది! 'అయ్యా మనంకూడ ఒకరోజు ఆ డ క్కే పో యే వాళ్ళమేగా?'

అన్నాడు. పుల్లిగాడికి ఆ పరలోక విషయాలు ఆలోచిస్తూ ప్రస్తుత ప్రాపంచిక సుఖాలకుఅవరోధంకలిగించుకోవడంయిష్టం లేక అమాయక ప్రశ్నకు జవాబివ్వలేదు!

'ఆడ, అచ్చి! ఎందు కివ్వలేదంటే ఏం సెప్తావు?'

'నీ తలకాయ అని సెపుతాం! దానికి గుడ్డ దొరకదని నీకేం తెలుసు? దానికి యింతకంటె మంచిగుడ్డ దొరుకుతాది.'

నర్సిగాడికినమ్మకంకుదరలేదు. అందుకని—

'ఎవుడిస్తాడు? డబ్బు నువ్వు కర్చు పేట్టేశావు. దానిమెళ్లో పుస్తికట్టింది నేను. అదినన్ను అడుగుద్ది' అన్నాడు యేడ్పు ముఖంపెట్టి.

'దానికి గుడ్డ దొరుకుద్దని నీవెందుకు నమ్మవని.'

'ఎవడిస్తాడో సెప్పవేం?'

'ఎవడేంటిరా! యిప్పుడియ్యాలా? ఆళ్లే యీతడవ మనచేతికి యిన్వరు'

అక్కడి వాతావరణమంతా నిషాతో నిండిపోయింది. యింకా యీ యిద్దరూ లొట్టలువేస్తూ కూర్చున్నారు పొట్టనిండా త్రాగి మిగిలింది వాళ్లవైపు ఆకలిగొన్న కళ్ళతో చూస్తున్న అడుక్కునే వాడికి పోశాడు పుల్లిగాడు.

దానంచేస్తే వచ్చేగౌరవం కలిగే ఆనందం, ఉత్సాహం అన్నిటిని వాడి జీవితంలో అనుభవించాడు ఆదినం. అదే మొదటసారి.

'తీసుకపో. సంపాదించి సచ్చింది! దాన్ని దీయించు మనసారా దీయించు! మనసారా దీయించు. నీ దీయన దానిని వైకుంటానికి తీసుకపోద్ది' అన్నాడు నర్సిగాడు.

యింక కొంచెసేపటికి నిషా తగ్గిపోయింది. నర్సిగాడికి దాంతో మాటలమీద శ్రద్ధతగ్గి నిరాశ ప్రారంభమైంది! 'అది బతికినంత కాలం కష్టాలే అనుభవించింది' అంటూ నర్సిగాడు ముఃఖంమీద చేతులు పెట్టుకుని యేడవటం మొదలుపెట్టాడు!

'ఎందుకురా ఏడుతావు! అది అదృష్టమంతురాలు కాబట్టి యీ లోకంనుంచి విడిపించుకుంది యింత తొందరగా' అని పుల్లిగాడు ఓదార్చాడు కొడుకుని. మళ్ళా ఎక్కించారు నిషా.

ఆఖరకు నిషాతో పూర్తిగా వివశులై అక్కడ పడిపోయారు! శవంమీద గుడ్డ అనే మాటకూడ వాళ్ళతో అక్కడే వుండిపోయింది!

